క్లుప్తంగా

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం పాంగ్రా, మహాలక్ష్మీనగర్ కాలనీలలో ఆదివారం ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా రూరల్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు సాయిరెడ్డి, రాజేందర్, ప్రసాద్, ఖైసర్, శేఖర్‌రెడ్డి, పోశెట్టి, రమేష్, ఆకాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



నిజామాబాద్ సిటీ: రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ సభ్యులు నాగారం కాంచన్‌బాగ్ గోశాలలో మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షుడు రాజేందర్, కమల్ ఇనాని, ధన్‌పాల్ శ్రీనివాస్, క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమారి, కోశాధికారి ఇందూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ స్థలాల్లో 120 గజాలలోపు ఇళ్లు నిర్మించుకున్న అర్హత గల లబ్ధిదారుల దరఖాస్తులను నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ మండలం గుండారం, రాంనగర్, ఖానాపూర్, పాంగ్రా గ్రామాలలో ఆర్డీవో, తహసీల్దార్ అనురోధ్, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్‌కుమార్, ఆర్ఐ హరీష్‌రెడ్డిలు గ్రామాలలో పర్యటించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. 120 గజాలలోపు గలవారికి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుందని, అంతకంటే ఎక్కువ స్థలం వారికి అక్కడి మార్కెట్ ధర ప్రకారం డీల్ చేయబడుతుందన్నారు.

ఇద్దరు నగర వాసులకు డాక్టరేట్లు


శ్రీధరాచార్యులు


వినోద్‌కుమార్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ నగరానికి చెందిన సముద్రాల శ్రీధరాచార్యులు, కందాళై వినోద్‌కుమార్ డాక్టరేట్ పట్టాను అందుకోనున్నారు. శ్రీధరాచార్యులు వివాహం అనే అంశంలో, వినోద్‌కుమార్ విద్య, ఉద్యోగం అనే అంశాలలో డాక్టరేట్లు సాధించారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్ మహర్షి కళాశాల ఆఫ్ వేదిక్ ఆస్ట్రాలజీ యూనివర్సిటీలో జరుగబోయే స్నాతకోత్సవంలో వీరిద్దరికి త్వరలో డాక్టరేట్ పట్టాను యూనివర్సిటీ అందించనుంది.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



ఇందల్వాయి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కీయాదవ్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన కాంగ్రెస్ సభ్యులు ఆదివారం ఇందల్వాయిలో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. నాయకులు ఉమ్మాజి రమేష్, ఒడ్డె రాజు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెండోరా పోలీస్ స్టేషన్ తనిఖీ

బాల్కొండ: మెండోరా పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) జయరాం తనిఖీ చేశారు. ఠాణా పరిధిలోని క్రైమ్ రేటు వివరాలను సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్మూర్ ఏసీపీ జగదీష్ చందర్, ఎస్సైలు శ్రీనివాస్, భాస్కరా చారీ, సిబ్బంది ఉన్నారు.

ఇంత అధ్వానమా..!

- నడవలేని స్థితిలో కాలూరు–జన్నేపల్లి రోడు
- గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- చెడిపోతున్న వాహనాలు


అధ్వానంగా మారిన కాలూర్ - జన్నేపల్లి రోడ్డు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం కాలూర్ జన్నేపల్లి రోడ్డు అధ్వాన్నంగా మారింది. గత కొన్నేండ్లుగా ఈ రోడ్డు మరమ్మత్తు పట్టించుకోక పోవటంతో రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు మొత్తం అధ్వాన్నంగా మారింది. కాలూర్ నుంచి జన్నేపల్లిరోడ్డుకు చేరుకోవాలంటే ఇదేక్కటే మార్గం కావటంతో గ్రామస్తులు ఈ రోడ్డు మార్గం మీదుగానే వెళ్లవలసి ఉంటుంది. దాంతో రోడ్డుపై ఏర్పడిన గుంతల మీదుగానే ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై నిలిచిన నీటిలో నుంచి వాహనాలు వెళ్తుంటే ఏది పెద్ద గుంతో, ఏది చిన్న గుంతో తెలియక వాహనాదారులు అందులో నుంచి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో అనేక రైస్‌మిల్లులు, ఇతర ఫ్యాక్టరీలు ఉండటంతో భారీ లోడ్ లారీలు ఈమార్గం నుంచి వెళ్తుండటంతో రోడ్డు మరింత చెడిపోయి అధ్వాన్నంగా మారింది.

టెండర్ పూర్తయినా..

కాలూర్ గ్రామం నుంచి జన్నేపల్లి వైపుకు వెళ్లేరోడ్డును నిర్మించేందుకు రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయించగా గ్రామస్తులు రోడ్డు బాగు అవుతుండటంతో సంతోషం వ్యక్తం చేశారు. కానీ, టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టలేదు. ఈలోపు వర్షాలు మొదలుకావటంతో ఇప్పటో రోడ్డుపనులు జరిగేలా కనిపించక పోవటంతో గ్రామస్తులు తీవ్ర నిరుత్సాహపడుతున్నారు. వర్షకాలం ముగిసేంత వరకు అయిన రోడ్డును తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



కాలూర్ గ్రామం నుంచి జన్నేపల్లి రోడ్డుకు వెళ్ళే రోడ్డు పూర్తిగా చెడిపోయింది. రోడ్డుపై పడిన గుంతలను గుర్తించలేక అందులో పడి చాలమంది ప్రమాదాలకు గురైవుతున్నారు. కొత్త రోడ్డు వేసేంతవరకు అయిన గుంతలను పూడ్చాలి.

– ఎం ప్రవీణ్, మాజీ వీడీసీ చైర్మన్

వెంటనే బాగుచేయండి



అధ్వానంగా మారిన కాలూర్‌లో రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేయాలి. రాత్రివేళలో ఈ మార్గంపై ప్రయాణం నరకంగా మారింది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో మా వాహనాలు చెడిపోతున్నాయి. అంతేగాక గ్రామస్తులకు దెబ్బలు తగులుతున్నాయి.

– ఏ నారాయణ, మాజీ ఎంపీటీసీ

ప్రజా ఉద్యమాలకు చిరునామా గద్దర్


గద్దర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఇందూర్ కవులు

నిజామాబాద్ సిటీ: ప్రజా ఉద్యమాలకు చిరునామా గద్దర్ అని, ప్రజల పక్షాన నిలిచి అలుపెరుగకుండా పోరాటం సాగించిన ప్రజాకవి అని కవి పంచరెడ్డి లక్ష్మన్ అన్నారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం గద్దర్ నివాళి సభ నిర్వహించారు. ఈసందర్భంగా కవులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాటల రచయితగా, గాయకుడిగా, ప్రజా వాగ్గేయకారుడిగా ప్రజల హృదయంలో గద్దర్ చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు. కవులు ఘనపురం దేవేందర్, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, దారం గంగాధర్, తిరుమల శ్రీనివాసాచార్య, బాగుల యాదగిరి, మద్దుకూరి సాయిబాబు, ఆర్ మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'అంత్యక్రియలు అధికారికంగా జరపాలి'

నిజామాబాద్‌నాగారం: ప్రజా గాయకుడు గద్దర్ మృతిపై ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. మంచాల లింగస్వామి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు అధికారికంగా ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గద్దర్ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక


రాణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి: జూనియర్ ఏషియా సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ అంతర్జాతీయ పోటీలకు సుద్దపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని ఎల్ రాణి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోదావరి ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆమెను అధ్యాపకులు అభినందించారు. చైనా దేశంలోని పింగ్‌టన్ సిటీలో ఈ నెల 29నుంచి వచ్చే నెల 2వరకు జరుగనున్న జూనియర్ ఏషియన్ మహిళల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్(అండర్–18) పోటీల్లో రాణి పాల్గొననుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతకుముందు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈనెల 10నుంచి 16 వరకు శిక్షణ శిబిరంలో రాణి పాల్గొంటుందని తెలిపారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగామోహన్, సూపరింటెండెంట్ మహాలక్ష్మీ, పీఈటీ లత, మమత, అకాడమీ కోచ్ మౌనిక పాల్గొన్నారు.

పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి తరలిరావాలి




నల్లవెల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘ సభ్యులు.. ఇందల్వాయిలో..

ఇందల్వాయి: జగిత్యాల జిల్లా కోరుట్లలో ఈనెల 13న జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పద్మశాలీలు తరలి రావాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈసందర్భంగా మండలకేంద్రంతోపాటు నల్లవెల్లి సహా పలు గ్రామాల్లో పద్మశాలి సంఘ సభ్యులు కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సామ రాజేశ్, రూరల్ కన్వీనర్ చెలివేరి దాసు, తన్నీరు వాసు, వేముల సంజీవ్, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు పురస్కారాల అందజేత


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేద్కర్ భవనంలో ఆదివారం విశ్వ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులు, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. కార్యక్రమానికి జెడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోపాలకృష్ణ, బృందానికి ధన్యవాదాలు తెలిపారు. సంఘ సభ్యులు ఉన్నారు.

ఉద్యమకారులకు అన్యాయం

నవీపేట: సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేశారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏఎస్ పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. జిల్లాలో తెలంగాణ ఉద్య మంలో చురుకుగా పాల్గొన్న తమకు ఎలాంటి గుర్తింపునివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉ ద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం ఎదురవుతుందన్నారు. నాయకులు సాయికుమార్, అశోక్, భూంరెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక ..

మార్కండేయ పద్మశాలి సంఘం..



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయంలో ఆదివారం డిచ్‌పల్లి బస్టాండ్ తర్ఫుకు చెందిన మార్కండేయ పద్మశాలి సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా చెలిమెల భూమయ్య, కార్యదర్శిగా ఎల్‌బీసీ రాములు, కోశాధికారిగా మంత్రి వెంకటి, రామానుజన్, ఆనంద్, శ్రావణ్ ఎన్నికయ్యారు.

రైతేరాజు మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా మల్లేశ్..



నిజామాబాద్ నాగారం: నగరంలోని ఎల్లమ్మగుట్ట రైతేరాజు మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలిపోగుల మల్లేశ్, గౌరవాధ్యక్షుడిగా ద్యాకం సాయిలు, ఉపాధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా చందు, సంయుక్త కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా రమణకుమార్, కార్యవర్గ సభ్యులుగా మల్లన్న, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఆరె క్షత్రియ యువ సంఘం..



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం ఆరేక్షత్రియ అన్ని సంఘాలు పెద్దలు స్టేట్ బాడీ మెంబర్స్ (భారతీయ మరాఠా సాంగ్) వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా యువజన జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణరావు ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ మృతులకు నివాళి



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ చర్చిలో ఆదివారం మణిపూర్‌లో జరిగిన అల్లర్లలో మృతి చెందిన క్రైస్తవులకు ఆదివారం నివాళులర్పించారు. క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడిని వారు ఖండించారు. దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులను వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. అక్కడ శాంతి నెలకొనాలని ప్రార్థనలు చేశారు. పాస్టర్ దినకరణ్, పద్మారావు, దేవరాజు, ప్రభాకర్, సురేంధర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

'లయన్స్' సేవలు విస్తృతం చేస్తున్నాం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను రోజురోజుకూ విస్తరిస్తున్నామని క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూ రావు పేర్కొన్నారు. నగర శివారులోని భూమారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం లయన్స్ డిస్ట్రిక్ట్ 320 డి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గవర్నర్ పోలవరపు లక్ష్మీతోపాటు నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. బాబురావు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. క్లబ్ ప్రతినిధులు పెంటయ్య, మోహన్ రావు, నగేష్ పంపటి, అమర్నాథ్, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళి




నగరంలో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న తెరవే సభ్యులు.. రోటరీ జేమ్స్ ఆధ్వర్యంలో

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్ సిటీ/సిరికొండ/డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, భారత జాగృతి ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆదివారం జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


బోర్గాం(పి) గ్రామంలో..


తెలంగాణ విశ్వవిద్యాలయంలో..


సిరికొండ మండల కేంద్రంలో..


సిరికొండలోని పాఠశాలలో..




నగరంలో నివాళులు అర్పిస్తున్న మేయర్ నీతూకిరణ్.. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో..


జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ఆధ్వర్యంలో...


బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

హనుమాన్ ఆలయంలో యజ్ఞం



నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్‌నగర్ సంకట హనుమాన్ ఆలయంలో ఆదివారం మహాయజ్ఞం నిర్వహించారు. రామగిరి సుదర్శన ముని దంపతుల ఆధ్వర్యంలో ఈ యాగం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	76,900
22 క్యారెట్స్	56,432		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	60	80	దోసకాయ	20	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	35	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	బ్లడ్ అండ్ చాకోల్–10.50 బ్రో (తెలుగు)- 1.40,4.40,7.30, 10.30
స్క్రీన్-2	మెగ్–2(ఇంగ్లీష్)- 11.00,4.40, 10.40 బేబి–2023(తెలుగు)–1.30 ఎల్.జి.ఎమ్ - 7.40
స్క్రీన్-3	సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్ (తెలుగు)- 10.25,1.30,4.30,10.30 బేబి–2023(తెలుగు)- 7.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	మెగ్–2(తెలుగు)3డీ -11.10,1.50, 4.30,7.10,9.50
స్క్రీన్-2	బ్రో(తెలుగు)–10.50,1.45,4.40 7.35,10.30
స్క్రీన్-3	ఎల్.జి.ఎమ్(తెలుగు)–11.50 6.00 కృష్ణగాడు అంటే ఒక రేంజ్(తెలుగు)–3.05 బ్రో(తెలుగు) -9.15
స్క్రీన్-4	బేబి(తెలుగు)–12.35 6.30 10.00 మిస్టేక్(తెలుగు)- 4.05
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	మెగ్–2(తెలుగు) - 10.00, 2.00 సూర్య సన్‌ఆఫ్ కృష్ణన్–6.00,9.00
లలితామహల్	ఎల్.జి.ఎమ్
విజయ్	బేబి